



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 12 డిసెంబర్ 2025 పేజీలు 8


# తొలి విడత ప్రశాంతం..!




## మొదటి విడతలో 88.67 శాతం పోలింగ్




- ఒంటి గంట వరకు పోలింగ్, సాయంత్రం వరకు కౌంటింగ్
- తుదిఫలితాలను వెల్లడించిన అధికారులు
- ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు
- మొదటి విడతలో 88.67 శాతం పోలింగ్
- అత్యధికంగా కొత్తూరు 91.27 శాతం
- అత్యల్పంగా శంషాబాద్ 86.85 శాతం
- నిర్దేతల్లో మహిళా ఓటర్లే అధికం
- కొందుర్గు మండలం చిన్న ఎల్కచర్లలో ఉత్కంఠ

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11) : మొదటి విడతలో గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. చెదురుమదురు సంఘటనలు మినహా చాలా వరకు పోలింగ్ శాంతియుతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాయి. మధ్యాహ్నం 2 గంటలకు కౌటింగ్ ప్రారంభించారు. సాయంత్రం తుది ఫలితాలు వెల్లడించారు. పోలింగ్ ప్రాంతాల్లో ఎలాంటి ఘర్షనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. 174 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ఇప్పటికే 6 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 168 పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించారు. 536 మంది అభ్యర్థులు పోటీ చేశారు. అలాగే 1,530 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా 190 వార్డు స్థానాలు ఇప్పటికే


ఓటు వేసిన టీడబ్ల్యూఎ్ ఖ జిల్లా అధ్యక్ష దంపతులు శేరిబాయి గణేష్

ఏకగ్రీవ మయ్యాయి. మిగిలిన 1,340 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. 3538 మంది అభ్యర్థులు పోటీ చేశారు. సర్పంచ్, వార్డు సభ్యులు

మిగతా 2లో



## హకీంపేట-బొల్లారం మార్గం పూర్తిగా అప్రమత్తం

- రాష్ట్రపతి శీతాకాల విడిదికి మేడ్చల్ జిల్లా భారీ ఏర్పాట్లు
- "రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోపం ఉండకూడదు" కలెక్టర్ మను చౌదరి

2 లో


అభ్యర్థి చెవులు నిర్మల నర్సింహులును గెలిపించాలని కోరుతున్న భీంభరత్

## హోరెత్తిన ప్రచారం..!

2 లో







# తొలి విడత ప్రశాంతం..!

**మొదటిపేజీ తరువాయి...**

కలిపి మొత్తం ఐదు పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తిచేశారు. 1,989 మంది పీవోలు, 2,314 వోపీవోలు విధుల్లో పాల్గన్నారు. 32 మంది మైక్రో అబ్జర్వర్లు, 55 మంది జోనల్ అధికారులు, 21 మంది ఎఫ్ఎస్టీలు, మరో 21 మంది ఎస్ఎస్టీలు, స్టేడ్-1 ఆర్వోలు 62, స్టేజ్-2 ఆర్వోలు 21, 22 ఎంసీసీ బృందాలు, 21 వ్యయ బృందాలు పనిచేశాయి. 42 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించారు.

**88.67 శాతం పోలింగ్ నమోదు..**

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల్లో 88.67 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా 91.27 శాతం కొత్తూరు మండలంలో నమోదు కాగా అత్యల్పంగా 86.85 శాతం శంషాబాద్ మండలంలో నమోదైంది. ఫరూక్‌నగర్, చౌదరిగూడెం, కేశంపేట్, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, శంషాబాద్ మండలాల్లో మొత్తం 2,11,544 మంది ఓటర్లు ఉండగా అందులో 1,05,189 పురుషులు, 1,06,344 మహిళ ఓటర్లు ఉన్నారు. అలాగే ఇతరులు 11 మంది ఉన్నారు.

**నిర్ణేతల్లో మహిళ ఓటర్లే అధికం..**

పంచాయతీ ఎన్నికల్లో పురుషుల ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లలో 1,87,580 ఓట్లు పోలయ్యాయి. అందులో పురుషుల ఓటర్లు 93,598, మహిళా ఓటర్లు 93,979 ఓటర్లు ఉన్నారు. ఇతరులు ముగ్గరు ఉన్నారు. పోలింగ్ శాతం నమోదులో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. 86.9 శాతం పురుషుల శాతం ఉండా 86.81 శాతం మహిళలే ఉన్నారు.

**ఓటరు శాతం నమోదు ఇలా..**

జిల్లాలో గురువారం ఉదయం 7 గంటలకు ఎన్నికలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు 22.81 శాతం పోలింగ్ శాతం నమోదైంది. అలాగే దుయం 11 గంటలకు 54.36 శాతం పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ముగిసే వరకు 88.67 శాతం నమోదైంది.

**ఓటరుపై కేసు నమోదు..**

శంషాబాద్ మండలం పెద్దశాపూర్‌లో ఓటరుపై కేసు నమోదైంది. బ్యాలెట్ పేపర్ చించిన ఘనటంలో ఓటరును అరెస్ట్ చేశారు. తాను అనుకున్న అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థికి ఓటు వేయడంతో బ్యాలెట్ పేపర్ చిపంని ఓటరును పోలీసులు అరెస్ట్ చేశారు.

**పాలమాకులలో వృద్దులు, వికలాంగులకు ఇబ్బందులు..**

శంషాబాద్ మండలం పాలమాకుల పోలింగ్ కేంద్రం ఓటర్లు అవస్థలు పడ్డారు. పోలింగ్ కేంద్రంలో ఓటు వసేందుకు వచ్చిన వృద్దులు, వికలాం గులకు వీల్‌చైర్స్ లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి.

| మండలం | మొత్తం ఓటర్లు | పోలైన ఓట్లు | శాతం |
|---|---|---|---|
| ఫరూక్‌నగర్ | 50,557 | 44,820 | 88.65 |
| చౌదరిగూడెం | 25,869 | 22,632 | 87.49 |
| కేశంపేట | 36,250 | 32,588 | 89.9 |
| కొందుర్గు | 22,243 | 19,711 | 88.62 |
| కొత్తూరు | 16,813 | 15,346 | 91.27 |
| నందిగామ | 26,499 | 23,549 | 88.87 |
| శంషాబాద్ | 33,313 | 28,934 | 86.85 |
| మొత్తం | 2,11,544 | 1,87,850 | 88.67 |

**చిన్న ఎల్కచర్లలో ఉత్కంఠ..**

కొందుర్గు మండలం చిన్న ఎల్కచర్ల గ్రామంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓటర్లు 212 ఓట్లు రావడంతో రీ కౌటింగ్ నిర్వహించారు.

**ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ : జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. గురువారం మొదటి విడతలో జిల్లాలోని ఏడు మండలాల్లో ఎన్నకలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు.

## హకీంపేట-బొల్లారం మార్గం పూర్తిగా అప్రమత్తం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 11):** ఈనెల 17న శీతాకాల విడిదికై హైదరాబాద్‌కు రానున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్ విశి హాల్‌లో అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన శాఖలవారీగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి పేర్కొంటూ.., రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో హకీంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత రోడ్డు మార్గంగా బొల్లారంకు వెళ్లనున్నందున, ఎయిర్‌పోర్టు నుండి బొల్లారం వరకూ ఉన్న రహదారి మొత్తంలో అధికారులు అత్యంత శ్రద్ధతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అటవీ-హార్టికల్చర్ శాఖలకు ఎయిర్‌పోర్టు పరిసరాల్లో ఆకర్షణీయమైన మొక్కల నాటకం, రహదారి ఇరువైపులా అలంకరణాత్మక మొక్కలను అమర్చాలని ఆదేశించారు. తూంకుంట మున్సిపాలిటీ అవసరమైనచోట్ల మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య-ఆరోగ్య సదుపాయాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. అత్యవసర మందులు, మెడికల్ కిట్స్, అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది అన్నీ సిద్ధంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఉమా గౌరికి సూచించారు. రోడ్లు-భవనాలు శాఖ విషయంలో.. హకీంపేట-బొల్లారం రహదారిలో ఎక్కడా గుంతలు లేకుండా పూడ్చివేయడం, అవసరమైతే కొత్త బ్లాక్‌టాప్ వేయడం వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసమూర్తికి కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రపతి ప్రయాణం సజావుగా సాగేందుకు ఇది అత్యంత కీలకమని చెప్పారు. విద్యుత్ సరఫరా నిరంతరతకు.. పర్యటన వ్యవధిలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అవసరమైనచోట అదనపు జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్‌కో ఎస్ఈకి ఆదేశాలు ఇచ్చారు. భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై కూడా కలెక్టర్ సమగ్ర సూచనలు చేశారు. రాష్ట్రపతి రాక-తిరుగు సమయంలో మార్గమంతా పకడ్బందీ బందో బస్తు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ట్రాఫిక్ ఎసిపి వెంకట్ రెడ్డికి ఆదేశించారు. ఎయిర్‌పోర్టులో అగ్నిమాపక పరికరాలు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఫైర్ అధికారి జయకృష్ణకు సూచించారు. పరిశుభ్రత పరంగా.. హకీంపేట ఎయిర్‌పోర్టు, రాష్ట్రపతి ప్రయాణించే మొత్తం మార్గంలో శానిటేషన్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించాలని తూంకుంట, అల్వాల్ మున్సిపాలిటీ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసమూర్తి, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, ట్రాఫిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, అటవీ శాఖ అధికారి వేణుమాధవ్, ఫైర్ అధికారి జయకృష్ణ, అల్వాల్ ఎస్ హెచ్ఓ ప్రశాంత్, ఫుడ్ సేఫ్టీ అధికారి నిలీష్, తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి, శామీర్‌పేట్ తహసీల్దార్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# హోరెత్తిన ప్రచారం..!


ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న తల్లారం సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి దుబ్బాకుల నాగేశ్వరి

| సెకండ్ విడతలో... | |
|---|---|
| సర్పంచ్ స్థానాలు | 178 |
| ఏకగ్రీవం | 13 |
| ఎన్నికలు జరిగే స్థానాలు | 165 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 499 |

| సెకండ్ విడతలో... | |
|---|---|
| వార్డు స్థానాలు | 1540 |
| ఏకగ్రీవం | 232 |
| ఎన్నికలు జరిగేవి | 1306 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 3508 |

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11) : గ్రామాల్లో మొదటి విడత పంచాయతీ పోరు ముగిసింది. రెండో విడత సమరంకు సమయం దగ్గపడుతోంది. దీంతో ఎన్నికల ప్రచార పర్వం హోరెత్తుతోంది. సర్పంచ్ పదవి దక్కించుకుకోవాలనే పంతంలో ఎంతైనా ఖర్చు పెట్టేందుకు అభ్యర్థులు వెనుకడుగు వేయడం లేదు. పొద్దున ఒక రౌండ్, రాత్రికి మరో రౌండ్ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. కొన్ని గ్రామాల్లో కొందరు అభ్యర్థులు టిఫిన్, మధ్యాహ్న బోజనం, రాత్రికి డిన్నర్ అక్కడే ఒండుతున్నారు. ఆయా పార్టీ ముఖ్యనేతలంతా పల్లెపోరుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికలుజరిగే పంచాయతీల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు రంగంలోకి దిగారు. ముఖ్యనేతలు కొందరు ప్రచారంలోనూ పాల్గొంటున్నారు. మరికొందరు కుల సంఘాలు, యువజన సంఘాల నేతలను తమ దగ్గరకు పిలిపించుకుని


బ్యాట్ గుర్తుకు వేసి తనను గెలిపించాలని కోరుతున్న గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్


ఓటు వేయాలని కోరుతున్న రేగడి గణాపూర్ సర్పంచ్ అభ్యర్థి తిప్పని మాధవి రాంరెడ్డి

మద్దతు కూడగడుతున్నారు. ముఖ్యనేతలు రంగంలోకి దిగడంతో పంచాయతీ ఎన్నికల ప్రకచారం మరింత ఊపందుకుంటుంది. చేవెళ్ల మండలం కౌకుంట్ల, గుండాల, కమ్మెట, తంగడపల్లి, ఆలూరు, రేగడిగనాపూర్ గ్రామాల్లో ప్రచారం హోరాహోరిగా సాగుతుంది. నువ్వా నేనా అనేతీరులో అభ్యర్థులు తలపడుతున్నారు.

పదేళ్లు పందికొక్కుల్లా దోచుకు తిన్నారు

**చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్**

బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి పందికొక్కుల్లా దోచుకుతిన్నారని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్ ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామంలో అభ్యర్థి చెవుల నిర్మల నర్సింహులు తరపున గురువారం ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటేసి నిర్మలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం


ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న న్యాలట సర్పంచ్ అభ్యర్థి ఎల్లయ్య


కౌకుంట్ల ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి బచ్చంగారి నాగేశ్వర్‌రెడ్డి


గొల్లగూడలో మాట్లాడుతున్న చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్

చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను చూసి అభ్యర్థులకు ఓటే వేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, తెలిపారు. ఓటర్లు మద్యం, డబ్బుకు అమ్ముడు పోవద్దని, డబ్బులు, మద్యం ఇస్తే తీసుకుని


ఓటు వేయాలని కోరుతున్న కౌకుంట్ల అభ్యర్థి బార్లపల్లి మల్లారెడ్డి

సమర్థులైన సర్పంచ్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలిపాలని కోరారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పేదలకు ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇవ్వలేకపోయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత రవాణ,రూ.500కే గ్యాస్ సిలిండర్,పేదలకు సన్నబియ్యం అందజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవుల గుజిరయ్య, కరినోళ్ల సత్తయ్య, దోసాడ వెంకటేష్,శంకరయ్య, మోతె శ్రీశైలం, వాసుదేవ్, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష...

- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..
- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.
- అభ్యర్థి సీతారాం సురేందర్



పూడూర్ ,మేజర్ న్యూస్, (డిసెంబర్ 11): బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి సీతారాం సురేందర్ పేర్కొన్నారు. వరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎన్కెపల్లి అనుబంధ గ్రామమైన చెంచుపల్లి గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి 240 ఇందిరమ్మ ఇల్లు తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళలందరికీ మహాలక్ష్మి పథకం కింద త్వరలోనే 2500 ఇచ్చే బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోనే ఎక్కువ ఇందిరమ్మ ఇల్లు తెచ్చినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్డు పనులు తాగునీరు వీధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తానని అన్నారు. పేదల అభివృద్ధి సంక్షేమం కొరకు తను ఎల్లవేళలా కృషి చేస్తున్నట్లు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల మద్దతు తనకు ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందించన్నాని



తెలిపారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

**ఎన్కెపల్లి సర్పంచ్‌గా గెలిపించండి..**

**అభ్యర్థి సీతారాం సురేందర్:**

సర్పంచ్‌గా తనకు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అంచలంచలుగా గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు. సన్న చిన్న కారు రైతుల పొలాలకు వెళ్లడానికి దారి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వం మిగులు భూముల్లో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. నేరాల నియంత్రణ కొరకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. పిడబ్ల్యుడి రోడ్డు నుండి గ్రామం వరకు బిటి రోడ్డు కు కృషి చేస్తానని తెలిపారు.

బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ ,సీతారాంలు, వెంకటేష్ ,తిరుమలయ్య ,మహిపాల్ ,ప్రవీణ్, నర్సింలు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్. సీ.ఉమాగౌరి
- సర్వికల్ క్యాన్సర్ నివారణపై జిల్లా స్థాయిలో అవగాహన-శిక్షణ వేగవంతం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,**
**మేజర్ న్యూస్ (డిసెంబర్, 11):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఫీల్డ్ స్థాయి సిబ్బంది పాల్గొనేలా ఏర్పాటు చేసిన ఈ శిక్షణ ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జరిగింది. గురువారం రోజు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్. కౌశిక్ జిల్లా స్థాయి ట్రైనర్‌గా వ్యవహరిస్తూ, హెచ్‌పీవీ వ్యాక్సిన్‌కు సంబంధించిన పూర్తిస్థాయి శిక్షణను పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సీ. ఉమాగౌరి మాట్లాడుతూ,..

14 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లలను ముందుగానే సర్వే ద్వారా గుర్తించడం అత్యంత కీలకమని, హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఆడపిల్లలు–మహిళలకు అధిక ప్రాధాన్యం కలిగినదని తెలిపారు. ఈ వ్యాక్సిన్ ద్వారా సర్వికల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని 90 శాతం వరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో ఈ వ్యాక్సిన్ కార్యక్రమం



అమలుకు సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్ త్వరలో అందుతాయని, వాటి అమలులో భాగంగా ముందస్తుగా వైద్య సిబ్బందికి శిక్షణ నిర్వహించామని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.. శ్రీదేవి, డా. గీత, డా. సత్యవతి, డా. పవన్, డా. లావణ్యతో పాటు జిల్లా వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



## గెలుపొందిన సర్పంచులు విజయోత్సవ ర్యాలీలు...

- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అత్యధికంగా గెలుపు



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్ 11):**
తాండూరు మండల పరిధిలోని 26 గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థులకు గెలుపొందిన నియామక పత్రాలను ఆర్వోలు అందించారు. గౌతాపూర్, చెంగోల్, శనేస్పూర్,ఎల్మకన్నె, నారాయణపూర్, గోనూరు,వీర్‌శెట్టిపల్లి,అంతారం,అంతారం తాండా, ఖానీ జాపూర్, జినుగుర్తి, ఉదండాపూర్, సంకిరెడ్డిపల్లి, కోట బాస్ పల్లి, గుంత బాసుపల్లి, మిట్ట బాస్ పల్లి, మల్కాపూర్,కొత్లపూర్,సంగెం కలాన్,తదితర గ్రామాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీగా ఎన్నికల బరిలో తలపడి సముచిత స్థానాలు గెలుచుకున్నాయి. అంతేకాకుండా ఆరు గ్రామపంచాయతీలు తాండూరు మండలంలో ఏకగ్రీవం అవడం జరిగింది. పోలీసు అధికారులు బందోబస్తు మధ్యన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రశాంత వాతావరణంలో ప్రజలు వారి యొక్క ఓటును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి పర్యవేక్షణలో బందోభస్తు నిర్వహించారు.

## ఆశీర్వదించండి రుణపడి ఉంటా...

- రూఫ్ ఖాన్ పెట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజిలమ్మ రాంచందర్...



రూఫ్ ఖాన్ పెట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజిలమ్మ రాంచందర్.

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):** రూఫ్ ఖాన్ పెట్ గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజిలమ్మ రాంచందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... నిరుపేద ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. పేద ప్రజల సమస్యలు తీర్చడానికి ఎన్నికల్లోకి వచ్చానని, తనని ఆశీర్వదించాలని కోరారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉందన్నారు. తాను గ్రామ ప్రజలందరి సహకారంతో సర్పంచ్‌గా అవకాశం కల్పించాలని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## అనారోగ్యంతో ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం..

- నూతనకల్ గ్రామంలో విషాదం

**మేడ్చల్, మేజర్ న్యూస్, (డిసెంబర్, 11):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో చోటుచేసుకున్న దుర్ఘటన ప్రాంత ప్రజలను కలచివేసింది. మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై-పీసీ చదువుతున్న ధనలక్ష్మి (18) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, తీవ్ర మనస్తాపానికి గురై బలవన్మరణం చేసుకుంది. సబ్ ఇన్స్పెక్టర్ అనిత తెలిపిన వివరాల ప్రకారం,...బుధవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ ధనలక్ష్మి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం గమనించిన స్థానికులు ఆమెను మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు ఆమె ఇప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీస్ సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సంఘటనతో నూతనకల్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సూర్య
4
శుక్రవారం
12 డిసెంబర్ 2025

# గుట్టంపల్లిలో ఈరని జంగయ్య సర్పంచ్‌గా 129 ఓట్లతో విజయం

జిల్లేడు-. చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:11): మండల పరిధిలోని గుట్టం పల్లి లో ఈ రని జంగయ్య. సర్పంచ్ అభ్యర్థి కి 129 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు అని ప్రొసీడింగ్స్ అధికారి తెలిపారు. గెలుపొందిన సర్పంచ్ ఈ రని జంగయ్య మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని పెద్దలు కే. శ్రీనివాస్ రెడ్డి, పెద్ద కుర్వ మల్లేశ్, కే. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎం పి టి సి బండి గోపాల్, మాజీ ఎం పి టి సి బండి లక్ష్మి నారాయణ, మాజీ ఎం పి టి సి గోపాల్, కే. జగద్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి ఇంకా పెద్దలు సహకారంతో నన్ను గెలిపించారని సర్పంచ్ జంగయ్య తెలిపారు. గ్రామ పెద్దలు మహిళలు యువకులు అందరి అభిమానాన్ని చాటుకున్నారు.

# సమస్యలు లేని గ్రామంగా కొత్తబ్రాహ్మణపల్లిని తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ప్రజాసమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తా
- ఇంటింటి ప్రచారంలో కొత్తబ్రాహ్మణపల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థి దుగ్గింపూడి మల్రెడ్డి


కొత్తబ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధికి చేపట్టే కార్యాచరణ వివరిస్తున్న సర్పంచ్ అభ్యర్థి మల్రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11): పదవీ వ్యామోహంతో కాకుండ తాను ప్రజలకు సేవ చేయడానికే ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు కొత్త బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థి దుగ్గింపూడి మల్రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ హాయంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుచేయించి కొత్తబ్రాహ్మణపల్లిని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఏరువ జోజమ్మబాల్‌రెడ్డి, బొమ్ము మంగమ్మనాగయ్య, వార్డుసభ్యుల స్థానాలకు బరిలో ఉన్న కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులతో పాటు స్థానిక నాయకులు, మద్ధతుదారులతో కలిసి గురువారం సర్పంచ్ అభ్యర్థి మల్రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థి దుగ్గింపూడి మల్రెడ్డి

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని, ఈనెల 17న నిర్వహించనున్న గ్రామపంచాయతి ఎన్నికల్లో ప్రజలంతా కత్తెర గుర్తుపై ఓటేసి తనను సర్పంచ్‌గా గెలిపించడంతో పాటు కాంగ్రెస్ మద్ధతు వార్డుసభ్యుల స్థానాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు ఏరువ మరియమ్మ, బొమ్ము నవీన్, తుమ్మ కిషోర్, శ్యామల అన్నమ్మ, తుమ్మ లూర్దురెడ్డి, బోయపాటి కవిత, మద్దెల పెద్ద లక్ష్మమ్మ, మేకల రాజులను ఆశీర్వదించి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి మల్రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, మద్ధతుదారులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కందికంటి విజయ్ కుమార్




అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు11) : అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండరావిరాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కందికంటి విజయ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో గురువారం 8వ, 9వ వార్డుల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. యువకులు, మహిళలు, వృద్దుల వద్దకు వెళ్లిన విజయ్ తన కత్తెర గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని దండం పెట్టి వేడు కున్నారు. తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరు స్తానన్నాడు. గ్రామ సర్పంచ్‌గా విధ్యావంతుడైన తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. తాను ఎన్నికల్లో గెలిచి సంప దించుకోవటానికి రాలేదని, గ్రామానికి సేవచేయటానికి ముందుకు వచ్చాన న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త కిషన్ గౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర సమాజాల నిర్మాణంలో శాస్త్రవేత్తల పాత్ర ముఖ్యం

### -డిగ్రీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 11) : సమగ్ర సమాజాల నిర్మాణంలో శాస్త్రవేత్తల పాత్ర ఎంతో ముఖ్యమని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యార్ ఎడ్యుకేషన్ ప్రొ.బి.బాలకిష్టారెడ్డి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్, ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొ.బి.సుధాకర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన ఎస్‌డీజీ-16 శాంతి, న్యాయ, సమగ్ర సమాజాలపై జరిగిన జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ఈసదస్సుకు హాజరైన వారు మాట్లాడుతూ....శాంతి, న్యాయ, సమగ్ర సమాజాల బలోపేతం చేయాలని సూచించారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచి కార్యక్రమం చేపట్టిందన్నారు. జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు, విద్యవేత్తలు బోధించిన సందేశాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు.రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో పలువురు శాస్త్రవేత్తలు, పలువురు పరిశోధకులు బోధించిన అంశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ జాతీయ సదస్సు శాంతి, న్యాయం, బలమైన సంస్థల నిర్మాణానికి విద్యాసంస్థలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఎకనామిక్ సెక్రటరీ బి.వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏ.సంజీవయ్య, కళాశాల ప్రిన్సిపల్ డా. సి.కాంచనలత, వైస్ ప్రిన్సిపల్ ఎం.రమేష్‌బాబు, కన్వీనర్ మహ్మద్ అబ్దుల్ మాలిక్, ప్రొఫెసర్లు ఆర్.నర్సయ్య, వీఎన్‌రావు, డా.భాస్కర్, ఎం.గంగాదర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలను పునరాలోచించాలి




మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలను పునరాలోచించాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు దూళిపాళ సీతారాం అన్నారు. 2019 సంవత్సరం నుండి మనికొండ, పుప్పాలగూడ మరియు నెక్నాంపూర్ గ్రామ పంచాయితీలుగా ఉన్న సంగతి అందరికి తెలిసిన విషయమె. స్థానిక ప్రజల సహకారంతో మణికొండ మున్సిపల్ కౌన్సిల్‌గా విలీనం అయిన తరువాత మొదటి మున్సిపల్ పదవికాలం 26 జనవరి 2024న ముగిసి ప్రత్యేక అధికారి పాలనలో తెలంగాణ కోర్ అర్బన్ రిజియన్ పేరిట ఔటర్‌రింగ్ రోడ్‌వరకు మాత్రమే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను విస్తరిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కాని అధికారులు మాత్రం 7 కార్పొరేషన్లు, 20 కౌన్సిల్‌లను కలుపుకుంటూ ఔటర్ రింగ్‌రోడ్ అవల వైపు ఉన్న పరిధిని విస్తరించడం సంబంధిత అధికారుల పక్షాణ ఉన్న ప్రధాన లోపమని స్థానిక ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు అంతా కలిసి మణికొండ, నెక్నాంపూర్ యొక్క డిలిమిటేషన్ వార్డులను పునఃపరిశీలించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయంలోని అభ్యంతర పత్రాలను అందజేయడం జరిగింది. వాస్తవానికి నగర పరిమితుల సృష్టి, మార్పు, విస్తరణ లేదా త గ్గింపు ఏదైనా చెపట్టే ముందు చ ట్టబద్ధమైన విధానాన్ని అనుసరించాలి. అందుకు సంబంధించి ప్రభుత్వం 27 మున్సిపాలీటీలను జిహెచ్ఎమ్‌సి విలీన ప్రక్రియను పౌరులకు, స్థానిక సంస్థలకు ముందుగానే తెలపాలని మరియు అభ్యంతరాలను దాఖలు చేయడానికితగినంత సహేతుకమైన సమయాన్ని అందించడం ద్వారా ప్రజాస్వామ్య పద్ధతి కొనసాగించాలి కాని అందుకు బిన్నంగా పౌరుల అభిప్రాయానికి ముందు సంప్రదింపులు లేదా అవకాశం అందలేదన్నారు. మణికొండ మున్సిపల్ ఐదు సంవత్సరాలలో గణనీయమైన వృద్ధిని సాధించింది. ఇందులో బహుళ ఎత్తైన సముదాయాలు మరియు నివాస టౌన్‌షిప్‌లు ఏర్పడ్డాయి అయినప్పటికి డిలిమిటేషన్ పెగిరిన జనాభ ప్రకారం పరిపాలనా సౌలభ్యం కొరకు మణికొండలో కనీసం 4 వార్డులు ఏర్పరచకుండా కేవలం 2 వార్డులు ఏర్పరచడం దుర్భరమని తెలిపారు. ఈ విలీనం ప్రతిపాదన రాజ్యాంగ 73,74వ సవరణల ఉల్లంఘన చేస్తూ జిహ చ్ఎమ్‌సి చట్టం 1955 కింద చ ట్టపరమైన సెక్షన్ 3, 4 విధానాలను అనుసరించకుండా విలీన ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ సందర్భంగా పునరాలోచించాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, అందెలక్ష్మణ్‌రావు, షేక్ ఆరిఫ్ మోహమ్మద్, భాను చందర్, అష్ఫక్ అలి తదితరులు పాల్గొన్నారు.

## 28న జరిగే జన భోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### బీసీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 11 ) :ఈ నెల 28వ తేదీన ఆటో నగర్ అనన్య రిసార్ట్ లో జరిగే బీసీ జన భోజనాలు కార్యక్రమం సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆవరణలో వాలు పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీసీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ 28న జరిగే జన భోజనాలు కార్యక్రమాన్ని బీసీ ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలో బీసీల ఐక్యత చాటేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరిగితున్న సర్పంచ్ ఎన్నికల్లో సాధారణ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సత్తా చూపాలని, అప్పుడే బీసీ రిజర్వేషన్ సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రటరీ పొన్నం దేవరాజు, న్యాయవాదులు, దూడల నరసింహ, శ్రీనివాస్, రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు చామకూరు రాజు, జెట్టి అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : దేప భాస్కర్‌రెడ్డి

### కేసీ తండా, నాగులదోని తండాలో దేప భాస్కర్ రెడ్డి ప్రచారం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు11): గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో కేసీ తండా, నాగులదోని తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ అభ్యర్థులు: శ్రీమతి ఝాటోతు స్వరూప రవి నాయక్ శ్రీ అంగోతు అరుణ గోపాల్ నాయక్‌ల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయి. అందుకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారు. మహేశ్వరం మండలంలో అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుని, కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామనే ధీమా నాకు ఉంది. ఈ విజయం ఖాయమని,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధికి పటిష్టమైన బాటలు పడతాయి. కేవలం కాంగ్రెస్ పాలనలోనే తండాలు, గూడేలు ప్రగతి సాధిస్తాయి అని అన్నారు. గ్రామ అభివృద్ధికి చిరునామాగా మారబోయే కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో



గెలిపించి, మీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అని కోరారు. గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంధ్యానాయక్ , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి ధరావత్ స్వామి నాయక్, రవి నాయక్, వరి కప్పుల శివ ,మూడవత్ రవి నాయక్, కాట్రోత్ శివ నాయక్, రాక్కి, మూడవ సుజాత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ అనేది జీవితంలో పునాది

- కీసర జడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు కీసర సిఐ అవగాహాన సదస్సు
- డ్రగ్స్, సోషల్ మీడియా, సైబర్ నేరాలపై జాగ్రత్తలు వహించాలని విద్యార్థులకు సూచన



**కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 11):**

విద్యార్థి దశ అనేది జీవితంలో పునాది వేసుకునే అత్యంత కీలకమైన సమయమని కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఈ దశలో మంచి అలవాట్లు, క్రమశిక్షణ, లక్ష్యాలను నిర్దేశించుకోవడం, బాధ్యతా యుతంగా ఉండటం ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచన్నారు. గురువారం కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు వంగేటి రాంరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యా ప్రయాణంలో సవాళ్లను ఎదుర్కొని విజయవంతం కావడానికి పాఠశాల దశ చాలా ముఖ్యమైందని గుర్తు చేశారు.



**విద్యార్థి దశలో చేయవలసిన ముఖ్యమైనవి:**

-మంచి అలవాట్లను పెంపొందించుకోవడం.

-క్రమం తప్పకుండా చదవడం, సమయపాలన పాటించడం.

- ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, లక్ష్యాలను నిర్దేశించుకోవడం. ?విద్యాపరంగా, వ్యక్తిగతంగా లక్ష్యాలను పెట్టుకోవడం మరియు వాటిని సాధించడానికి ప్రణాళికలు వేసుకోవడం.

-బాధ్యతాయుతంగా ఉండటం. చదువు విషయంలో, వ్యక్తిగత విషయంలో బాధ్యత తీసుకోవడం నేర్చుకోవడం.

-చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, చెడు అలవాట్లకు లొంగకుండా ఉండటం.

పనులకు ప్రాధాన్యత ఇవ్వడం నేర్చుకోవడం ద్వారా సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవడం.

ఈ దశలో తీసుకునే నిర్ణయాలు, అలవర్చుకునే అలవాట్లు భవిష్యత్తు జీవితాన్ని తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు.

**పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి... ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి**

పాఠశాల్లోని 9,10వవతరగతి విద్యార్థిని, విద్యార్థుల వ్యవహార తీరుతో చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నట్లు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకి సమయానికి రాకపోవడం, నిలదీస్తే ఎదురు దాడికి దిగుతుండటం జరుగుతున్నాయని కనీసం ఈ విషయంలో తల్లిదండ్రుల స్పందన కరువైందని పేర్కొన్నారు. పాఠశాల చుట్టూ ప్రతిరోజు పోలీస్ పెట్రోలింగ్ అవసరమని సహకరించాలని ఉపాధ్యాయులు కోరగా అది మా బాధ్యతగా భవిస్తామని సిఐ హామీ ఇచ్చారు. సమావేశంలో ఎస్ఐలు హరిప్రసాద్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికై సర్పంచ్‌గా మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి...!!

**అక్నాపూర్ సర్పంచ్ అభ్యర్థి కౌకుంట్ల అరుణ బంధయ్యగౌడ్**



**నవాబుపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 11) :**

నవాబుపేట్ మండల మాజీ వైస్ ఎంపిపి కౌకుంట్ల బంధయ్య గౌడ్ సతీమణి కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ గ్రామ సర్పంచ్‌గా పోటీ దిగారు.గురువారం సుమారు రెండువందల మంది ఓటరు మహాశాయులతో గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ర్యాలీ పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించా లని కోరినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నవాబుపేట్ మాజీ వైస్ ఎంపిపి కౌకుంట్ల బంధయ్య గౌడ్ 26 సంవత్సరాల వయస్సులోనే రాజకీయ రంగ ప్రవేశం చేసి యువ నాయకుడిగా అప్పుడే నా ఊరికి ఏదైనా చేయగలిగిన సమర్థుడుగా గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ తన కుటుంబం కంటే ఎక్కువ ఆలోచించేది గ్రామ ప్రజలకోసం పనిచేస్తా నని అన్నారు. నారేగూడ, పూలపల్లి, సిద్దులూర్ రోడ్ల కోసం కష్టపడినా వ్యక్తి అని గుర్తు చేసినారు. పూలపల్లి గ్రామానికి నడక దారి కూడ సరిగ్గా లేని కాలంలో సొంత డబ్బులతో పైపులు వేయించి కొంతవరకు ఊరికి, రైతులకు లింక్ రోడ్డు ఉపయోగపడే విధంగా చేశామని అన్నారు.సర్పంచ్‌గా గెలిపించిన వెంటనే ప్రభుత్వం సహకారంతో బీటీ రోడ్డు చేయిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయి లో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు.



ఈ నేపథ్యంలో గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరినారు.

# గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం : సర్పంచ్ అభ్యర్థి శేఖర్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 11) :**

గ్రామ ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని చౌడాపూర్ మండలంలోని చాకల్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముద్దంగుల శేఖర్ అన్నారు.గురువారం గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ముద్దంగుల శేఖర్ మాట్లాడుతూ...

గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తానని అన్నారు. అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతూ గ్రామ ప్రజల ఋణం తీర్చుకునే అవకాశం కల్పించండని అన్నారు.



# ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

- ఎల్లకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి కొండయ్య యాదవ్




ఎల్లకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి కొండయ్య యాదవ్

**నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):** ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్లకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి కొండయ్య యాదవ్ గ్రామ ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన గ్రామస్తులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్పంచ్ అభ్యర్థిగా తమను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రాంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. తమకు అవకాశం కల్పించాలని ఓటర్లన కోరారు. త్రాగు నీరు, వీధి ద్వీపాలు గ్రామంలో మౌళిక వసతులతో పాటు గ్రామంలో సకల సౌకర్యాలు కల్పిస్తానని హామి ఇచ్చారు. ఎల్లకొండ గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. నిరంతరం గ్రామ ప్రజలందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆదివారం నిర్వహించే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.

# బిజేపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వికారాబాద్ బిజేపి కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):**

గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే జరుగుతుందని, గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజేపీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బిజేపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు కోరారు. గురువారం పరిగి నియోజకవర్గం కులకచర్ల మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి వార్వాల అంజిలయ్య, వార్డు అభ్యర్థులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య,వైద్యం,మహిళా సంక్షేమం,రోడ్లు,బాలిక సంరక్షణ, రైతు,కార్మిక సంక్షేమం,పేదల ఆకలి తీర్చేందుకు ఉచిత బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అమలు అవుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్రానికి మద్దతుగా నిల బడాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా రూపాయి కూడా గ్రామాలకు ఇవ్వలేదని విమర్శించారు. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న బీజేపీ మద్దతుదారులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, కాటన్ పల్లి మహిపాల్, ఉదయ్ రాజు, గాదె మహిపాల్, నీరటి కర్ణ, వార్ల రామస్వామి, జెల్ల నర్సింహులు, నీరటి.సంజీవ్ బిజేపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# గంధంగూడలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 11) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని గంధం గూడ గ్రామంలో గోనె నరేందర్ తన నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. గోపాల్ గురుస్వామి, గోనె నవీన్ గురుస్వామి, మల్లేష్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగిందని నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, దాన్ గట్ల అరుణ్ కుమార్, తలారి రమేష్, అరుణ్ కుమార్, విజేందర్ స్వామి, నరేందర్ స్వామి, ప్రభాకర్, మురళి యాదవ్, పెంటయ్య, బంధప్ప, తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను ఎల్బీనగర్ జోన్‌కు మార్చండి

▶▶ "రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ నేత కోలన శంకర్ రెడ్డి అల్టిమేటం" ▶▶ "17వ తేదీ వరకే గడువు చర్యలు తీసుకోకపోతే బాలాపూర్ ప్రజలతో ఘర్షణాత్మక ఆందోళన.. అని హెచ్చరిక"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11): బడంగ్‌పేట్ ప్రాంత ప్రజల ఆందోళనల మధ్య, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌ను చార్మినార్ జోన్ నుంచి వెంటనే తొలగించి, తాత్కాలికంగా ఎల్బీనగర్ జోన్‌లో కలిపేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నేత, మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో చార్మినార్ జోన్ పరిధిలోకి బడంగ్‌పేట్‌ను చేర్చడం ప్రజలపై వేసిన అన్యాయం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ నెల 17వ తేదీ వరకు గడువు ఇస్తున్నామని, ఆ లోపు ప్రభుత్వం స్పందించకపోతే బాలాపూర్ మండలంలోని అన్ని వర్గాల ప్రజలతో కలిసి యుద్ధం ప్రకటించే ఆందోళనకు సిద్ధమవుతాం, అని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. బాలాపూర్ రెవెన్యూ ప్రాంతాన్ని ఎన్నో సంవత్సరాలుగా కష్టనష్టాలతో కాపాడుకుంటూ వచ్చిన ప్రజలను ఇలాంటి పరిపాలనా నిర్ణయాలతో అణగదొక్కడం బాధాకరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పరిస్థితిని ఖండిస్తూ, ఇప్పటికైనా బి ఎం సీ కాంగ్రెస్%–%బీఆర్ఎస్ పార్టీలు ప్రజల పక్షాన నిలిచేలా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.అంతిమంగా, బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను శాశ్వతంగా ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని కోలన్ శంకర్ రెడ్డి విజ్ఞప్తితో డిమాండ్ చేశారు.

# ముడిమ్యాలలో అభివృద్ధి జరగాలంటే శ్రీనివాస్ గెలవాలి

▶▶ ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి
▶▶ జన్మనిచ్చిన ఊరుకు సేవ చేస్తా
▶▶ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 11) : ముడిమ్యాల గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ముడిమ్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్‌కు మద్దతుగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.... ముడిమ్యాల గ్రామం మరింత అభివృద్ధి జరగాలంటే అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్‌ను గెలిపించుకోవాలని సూచించారు. గ్రామంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో 20నుంచి 30ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి నిర్మాణ దశలో ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ గెలిస్తే మరో 50ఇందిరమ్మ ఇండ్లు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.జన్మనిచ్చిన ఊరుకు సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ ఉన్నారని, గ్రామ ప్రజలు ఆశీర్వాదించి దీవించి సర్పంచ్‌గా గెలిపించాలని కోరారు. ముడిమ్యాల గ్రామ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తామన్నారు. అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, నావంతు బాధ్యతగా నీతి, న్యాయం, ధర్మం కోసం కట్టుబడి ఉంటానని, కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి నాకు ఓటు వేయాలని, దీవించి అవకాశం ఇస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను.....మీరు ఆదరించి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ కోసం పనిచేస్తానని చెప్పారు. గ్రామంలో అందరిని కలుపుకుని పనిచేస్తానని, మీ గ్రామ బిడ్డగా దీవించాలని, ఓటుతో నాకు మద్దతు తెలిపి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈప్రచారంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ హరిఫ్ మియా, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె సుదర్శన్‌రెడ్డి, మల్గాని సత్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



గ్రామంలో ఓటు అడుగుతున్న చైర్మెన్

# కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)ః కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని బిఆర్ఎస్ నాయకులు బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన లేకుండా వారి స్వార్థానికి భూముల ధరలను పెంచుకోవడం కోసం ఒక అనాలోచిత నిర్ణయాన్ని తీసుకొవడం జరిగిందని అన్నారు. మణికొండ మున్సిపల్ ఏర్పాటు అయిన తరువాత 5 సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్న 25శాతం మాత్రమే డ్రైనేజి వ్యవస్థ, రోడ్లు నిర్మాణం జరిగాయని 75శాతం సరైన వసతులు లేకపోవడంవలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ ఉంటే ఇంకొ 15 సంవత్సరాలు మణికొండ మున్సిపల్ ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా ఉన్నట్లుండి కార్పొరేషన్‌లో విలీనం చేయడం వలన అభివృద్ధి కుంటుబడుతుందన్నారు. ఇప్పుడు ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరే షన్‌కి పదివేల మంది ఉద్యోగస్థులు అవసరమైతే దాదాపు 3వేల మంది ఉద్యోగస్తులతో సతమతమవుతూ రోడ్సుకి ఇరువైపులా ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలతో నిండిపోయి, రోడ్లు అన్ని గుంతలమయమై ఇబ్బంది పడుతుంటే అలాంటి జిహెచ్ఎంసిలో ఇప్పుడు ఇప్పుడే అభివృద్ధి చెందుతున్న మణికొండ, నర్సింగి, బండ్లగూడలాంటి వాటిని తీసుకెళ్లి అలా కలపడం ఎంత వరకు సమంజసమో ఒకసారి ఆలోచించుకొవాలని అన్నారు. 300 వార్డులలో మహనగర పాలకను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో సరైన సిబ్బంది లేక, ప్రజలు తమ సమస్యలు చెప్పుకొవడానికి కార్యాలయాలకు వెళితే అధికారులు లేక చాలా మంది ఇబ్బందులు పడుతారని, ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటే బాగుంటుందన్నారు. ముంగు టౌన్ ప్లానింగ్ ప్రక్షాళన చేయాలని, సరైన సధుపాయాలు కల్పించాలని, సరైన ధోరణి లేకుండా కొండ నాలుకకు మందు పెడితె ఉన్న నాలుక ఉడినట్లు అవుతుందని, కాబట్టి ప్రభుత్వం పునారాలోచించాలని అన్నారు.

# క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

-మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

-ఏకగ్రీవమైన సార్లరావులపల్లి సర్వంచ్ కు అభినందనలు



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11): కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల విజయానికి హస్తంపార్టీ సేన కృషి చేయాలని మరోసారి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తుక్కుగూడ కార్యాలయంలో కందుకూరు మండలం సార్లరావులపల్లి తండా సర్పంచ్ గా ఏకగ్రీవమైన శ్రీను నాయక్... కెఎల్‌ఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. సర్పంచ్ శ్రీను నాయక్, ఇన్చార్జి ముఖేశ్ యాదవ్ ను అభినందించి శాలువాతో సత్కరించారు.క్రమ శిక్షణ గల సీనియర్ నాయకులు, కార్యకర్తల్లారా... కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా... అభ్యర్థుల విజయానికి కృషి చేయకున్నా... క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కెఎల్‌ఆర్ హెచ్చరించారు.మహేశ్వరం, కందుకూరు మండలాల్లో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలిచిన అభ్యర్థులు భారీ మేజార్టీ సాధించనున్నారని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సుద్ధపల్లి సమగ్రాభివృద్ధి

సుద్ధపల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ గజ్జ స్వాతి సత్యంగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11): సుద్ధపల్లి గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సాధ్యమవుతుందని సుద్ధపల్లి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ గజ్జ స్వాతిసత్యం గౌడ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయం మొదలు ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే సుద్ధపల్లి గ్రామపంచాయతి అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 17న జరిగే గ్రామపంచాయతి ఎన్నికల్లో ప్రజలంతా ఉంగరం గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలని కోరుతూ గురువారం గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థినీ మాట్లాడుతూ సుద్ధపల్లి నుండి ఆశిరెడ్డిపల్లి, ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి మీదుగా మాడ్గుల, ఆమనగల్లుతో పాటు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు తాండాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో సుద్ధపల్లి వాగుపై వంతెన నిర్మాణానికి శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. అంతేగాకుండ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సుద్ధపల్లి సమగ్రాభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని వివరించారు. ప్రజలంతా తనను సర్పంచ్‌గా, 8మంది కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులను వార్డుసభ్యులుగా భారీ మెజార్టీతో గెలిపించాలని గజ్జ స్వాతిసత్యంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, డిసిసి కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మా, కాంగ్రెస్ నాయకులు, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే నా లక్ష్యం...
# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..



- నాయకుడిని కాదు- సేవకుడిని..
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.
- ఎన్నెపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తుంపల్లి దయాకర్



**పూడూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):** ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి తుంపల్లి దయాకర్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని ఎన్నెపల్లి గ్రామంలో ఆయన మద్దతుదారులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నెపల్లి గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య తలెత్తకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు అందరిని కలుపుకొని పోతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పెట్టే ప్రలోభాలకు భయపడద్దని ఓటర్లకు సూచించారు. తనదైన శైలిలో దూసుకుపోతూ ఓటర్లను ఆకట్టుకున్నారు. గ్రామంలో మొదటి ప్రాధాన్యత తాగునీరు,వీరు దీపాలు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఎన్నెపల్లి గ్రామాన్ని అంచలంచలుగా అభివృద్ధి పథంలోకి తీసుకొస్తానని సూచించారు. గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

**ఎన్నెపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించండి..**

అభ్యర్థి దయాకర్: గ్రామంలో ఏ సమస్యలు తలెత్తకుండా చూస్తానని హామీ ఇచ్చారు. సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతానని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చేస్తానన్నారు. ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని అన్నారు. పిడబ్ల్యుడి రోడ్డు నుండి ఎన్నెపల్లి గ్రామం వరకు బీటీ రోడ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నెపల్లి గేటు నుండి గ్రామం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువకులకు గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలలో ఉపాధి కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నిధులు ఇవ్వకున్న తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు గ్రామ అభివృద్ధికి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానన్నారు. తాగునీరు వీధి దీపాలు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలిపారు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచిగా తనను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, రాములు ,నర్సింలు ,సత్తయ్య ,కుమార్, రవి, ఆంజనేయులు ,నరేష్, కృష్ణ ,విజయ్, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికై సర్పంచ్‌గా
# మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి...!!

**లింగంపల్లి సర్పంచ్ అభ్యర్థి పర్మాటి రాజమణి**



సర్పంచ్ అభ్యర్థి
పరమటి రాజమణి



శ్రీకాంత్ రెడ్డి
పరమటి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):** లింగం పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పర్మాటి రాజ్యమణ్ణి పోటీ దిగారు. గురువారం ఓటరు మహాశా యులతో గ్రామ పెద్దలు స్వచ్ఛందం గా ర్యాలీ పాల్గొన్నారు. గడప గడప కు తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... నవాబుపేట్ యువ నాయకుడిగా ఉన్నపుడే నా ఊరికి ఏదైనా చేయాలని ఉద్దేశంతో తన కుటుంబం కంటే ఎక్కువ ఆలోచిస్తూ ఉండేవాడిని. గ్రామ సర్పంచ్‌గ గెలిపిస్తే గ్రామ ప్రజలకోసం పనిచేస్తానని అన్నారు. ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా వాటిని అమలు చేయడమే నా లక్ష్యం అని అన్నారు, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరినారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌లకు సన్మానం..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీ బలపరిచిన అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొలుసని భీంరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు తో కలిసి మండల పరిధిలో ఏకగ్రీవంగా ఎంపికైన తిర్మలాపూర్ సర్పంచ్ వార్ల మాధవి,బోట్యానాయక్ తండా సర్పంచ్ సంతోష్ నాయక్,ఎత్తుకాల్వ తండా సర్పంచ్ సీతారాం నాయక్,ఉప సర్పంచ్ లను శాలువా,పూలమలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు నాయకులు,కార్యకర్తలు అందరూ సహకరించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల్లో కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్ళి గెలుపు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు పెంటమీది వెంకటయ్య,పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ సర్కిల్‌లో అభ్యంతరాల స్వీకరణ...

- డివిజన్‌కి సంబంధించిన దరఖాస్తులు, సూచనలు ఇవోచ్చు.
- పీర్జాదిగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టిఎస్వీ ఎన్ త్రీలేశ్వర్ రావు



**మేడిపల్లి, మేజర్ న్యూస్(డిసెంబర్ 11):**

హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ యొక్క వార్డు పరిమితుల (డీలిమిటేషన్ అఫ్ వార్డ్స్) విస్తరణలో భాగంగా మెగా జిహెచ్ఎంసి వార్డుల సంఖ్యపై పూర్తి క్లారిటి వచ్చిన నేపథ్యంలో 300 వార్డుల కు సంబంధించిన ముసాయిదా,వాటి హద్దులను నిర్ణయిస్తూ ప్రభుత్వం జి.వో జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రజల యొక్క అభ్యంతరాలు, సలహాలు, సూచనల ప్రజాభిప్రాయం స్వీకరణ కోసం వారం రోజుల పాటు గడువు కేటాయించారు. అభ్యంతరాల స్వీకరణ కోసం పీర్జాదిగూడ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేశారు. డివిజన్‌కి సంబంధించిన తదితర అంశాలపై పౌరులు, ప్రజలు,తమ విలువైన సూచనలు,అభ్యంతరాలను, పిర్యాదులను లిఖితపూర్వకంగా నేరుగా అందజేయవచ్చునని పీర్జాదిగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టిఎస్వీ ఎన్ త్రీలేశ్వర్ రావు పేర్కొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. నిస్వార్ధంగా సేవ చేస్తా.....

- **సర్పంచ్ అభ్యర్థి కురువ విజయలక్ష్మి రవి**



**పూడూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):** కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి కురువ విజయలక్ష్మి రవి కోరారు. గురువారం మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సర్పంచ్‌గా గ్రామ సేవ చేయడానికి అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న గ్రామానికి ఆర్థిక అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సిసి రోడ్లు తాగునీటి సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చొరవ చూపుతానని అన్నారు. నిస్వార్థంతో గ్రామ అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని తెలిపారు. గ్రామ సర్పంచ్ గా తమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులపై కఠిన చర్యలు

**• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి**

వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11): తాండూర్‌లోని ఆర్తి స్కాన్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి ఆకస్మికంగా సందర్శించి స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్‌లో రికార్డులను, ఆన్లైన్ నమోదు వివరాలను, స్కానింగ్ చేస్తున్న డాక్టర్ యొక్క అర్హత సర్టిఫికెట్లను పరిశీలించారు. గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల చట్టం ప్రకారం పరీక్షలు చేసే ప్రతి రేడియాలజిస్టు లేదా గైనకాలజిస్ట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జిల్లా పరిధిలోని అన్ని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, లాబరేటరీలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మాత్రమే నిర్వహించాలని లేనియెడల పి సి పి ఎన్ డి టి మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం జరిమానా, సీజ్ లేదా క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, లాబరేటరీలు రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహించి నట్లయితే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో డిప్యూటీ డెమో శ్రీనివాసులు, డిడిఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిఎం ఎచ్ఓ స్వర్ణ కుమారి



# ఆశీర్వదించండి.. ఆర్కపల్లిని అభివృద్ధి చేసి చూపిస్తా

**• ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ బికెఆర్ సహకారంతో ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు • అర్హులందరికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు శాయశక్తులా కృషిచేస్తా • ఆర్కపల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 11): తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ముందుకు సాగుతున్నదని మాడ్గుల మండలం ఆర్కపల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్లు మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో ఆర్కపల్లి గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డుల్లో ఇండ్లులేని నిరుపేదలందరి కి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయించడంతో పాటు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ సంక్షేమ, అభివృద్ది పథకాలు అందేలా శాయశక్తులా కృషిచేస్తానని పేర్కొన్నారు. ఆర్కపల్లి గ్రామంతో పాటు గ్రామపంచాయతి పరిధిలోని ఆశిరెడ్డిపల్లిలో సర్పంచ్ అభ్యర్థినీ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, వార్డుసభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.పిలోని 10 వార్డుల్లో ప్రజలంతా కాంగ్రెస్ మద్దతు అభ్యర్థినీ కల్లు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డికి మద్దతు తెలిపి మూకుమ్మడిగా ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థినీ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే, పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ ఎంపి అధికారంలో ఉన్నందున ఆర్కపల్లి సర్పంచ్‌గా తనను గెలిపిస్తేనే గ్రామపంచాయతి అన్నివిధాలుగా సమగ్రాభివృద్ది చెందుతుందని తెలిపారు. దశాబ్దాల కాలంగా పదవులతో నిమిత్తం లేకుండ తన భర్త యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా, కాంగ్రెస్ సీనియర్ నేతగా అనునిత్యం పేదలకు అండగా ఉంటూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచినట్లు ఆమె గుర్తుచేశారు. ప్రజలంతా ఈనెల 17న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఎన్నికల పోలింగ్‌లో ఉంగరం గుర్తుపై తమ ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మద్దతుదారులు, నాయకులు కల్లు రాజశేఖర్‌రెడ్డి, ఏర్పుల బిక్కయ్య, ఏర్పుల శ్రీరాములు, మహేశ్వరం రాఘవాచారి, సుధాకర్, మహేందర్, శాబుద్దీన్, అరవింద్, చాంద్‌పాష, వెంకటయ్య, వార్డుసభ్యులు గా బరిలో ఉన్న అభ్యర్థులు బండ శ్రీశైలం, ఎం. లక్ష్మణాచారి, మొగిల్ల ప్రేమలతబిక్కయ్య, ఎస్.కె. జానీ, తోలు రవీందర్, సీతరాధమ్మప్రశాంత్, గ్యార మహేందర్, ఏర్పుల సంధ్యారాణిసుధాకర్, యాచారపు అరవింద్‌గౌడ్, కనగంటి జంగమ్మరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాడు సర్పంచ్ బరిలో.. నేడు వార్డు అభ్యర్థిగా బరిలో

**• పదవి కంటే సేవే ముఖ్యం**

**• నోముల 5వ వార్డు అభ్యర్థి ఎర్ర శశిరాణి**

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11) : 'సేవ చేయాలన్న సంకల్పం ఉంటే పదవి పెద్దదా.. చిన్నదా అన్నది అన్నది ముఖ్యం కాదనే' మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. నోముల గ్రామానికి చెందిన ఎర్ర శశిరాణి, నాడు ఆమె గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. ఆమె నేడు అదే పంచాయతీలో 5వ వార్డు సభ్యురాలిగా ప్రజల ముందుకు రావడం వెనుక నిస్వార్థ సేవాభిలాషే కారణం అని స్పష్టమవుతోంది. సాధారణంగా వార్డు సభ్యుడిగా ప్రారంభమై న రాజకీయ ప్రయాణం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వైపు ఎదగడం సహజం, కానీ నాడు సర్పంచ్‌గా పోటీ చేసి, నేడు వార్డు సభ్యురాలిగా పోటీ చేయడం వెనుక గట్టి ఆశయం, సేవపై నిబద్ధత ఉంటే తప్ప సాధ్యపడదనే చెప్పాలి. ఆ కోవలోకే వస్తారు ఎర్ర శశిరాణి. ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడిన ఆమె.. ప్రజా సేవ చేయాలనే తపనతోనే నేను మళ్లీ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్నాని చెప్పారు.



# పూడూరు పేరుతోనే డివిజన్ వార్డు ఏర్పాటు చేయాలి...

**• ఏకపక్షంగా కిష్టాపూర్ పేరుతో వార్డు ఏర్పాటు చేయడం సరికాదు**

**• గ్రామస్తుల అభ్యంతరం**

మేడ్చల్ మేజర్ న్యూస్, డిసెంబర్, 11): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జీహెచ్‌ఎంసీ నూతన డివిజన్ వార్డుల పునర్విభజన లో తీవ్ర లోపాలు ఉన్నాయని, పూడూరు గ్రామ నామధేయంతో వార్డు ఏర్పాటు చేయకపోవడం అంగీకారంలేదని పూడూరు గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్తగా కిష్టాపూర్ పేరుతో ప్రకటించిన వార్డు నెంబర్ 298లో మౌలిక వసతులు లేవని, వార్డు కార్యాలయం కూడా సక్రమంగా లేదని గ్రామ పెద్దలు ఆక్షేపించారు. గొంగళ్ల సత్యనారాయణ రెడ్డి, నక్క మల్లికార్జున్, యాటవెళ్లి హన్మంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సింగరేణి పోచయ్య, కోల వెంకటేష్, అనంత్ రెడ్డి తదితరులు గురువారం మాట్లాడుతూ.. ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కిష్టాపూర్ పేరుతో వార్డును ఏర్పాటు చేయడం సరికాదన్నారు. వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియ సక్రమంగా జరగలేదని, అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ఈ సందర్భంగా వారు, పేర్కొంటూ.. పూడూరు గ్రామ విస్తీర్ణపరంగా, జనాభాపరంగా, మౌలిక సదుపాయాల పరంగా కిష్టాపూర్ కంటే ఎంతో ముందుందని తెలిపారు. పూడూరు గ్రామానికి 3,500 ఎకరాల రెవెన్యూ భూములు, 4,200 మంది ఓటర్లు, అలాగే 14 గ్రామాలకు కేంద్రంగా ఉన్న ఆదర్శ రైతు సేవా సహకార సంఘం ఉన్నాయని గుర్తుచేశారు.

పూడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లె దవాఖాన, వెటర్నరీ ఆసుపత్రి, పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయం, సక్రమమైన వార్డు కార్యాలయం వంటి సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామంలో సెంట్రల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రీట్‌లైట్లు, ఇంటింటికీ గ్యాస్ పైపులైన్ వంటి మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. మేడ్చల్ మండలంలో పూడూరు ప్రధాన గ్రామంగా కొనసాగుతోందని, గతంలో మునీరా బాద్, అర్కల్‌గూడ, గోసాయిగూడ వంటి గ్రామాలు కూడా పూడూరు ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. కిష్టాపూర్‌లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండడమే కాక రెవెన్యూ విస్తీర్ణం కూడా స్వల్పమని గ్రామస్తులు వివరించారు. కిష్టాపూర్‌ను మేడ్చల్‌కు అనుబంధ గ్రామంగా పేర్కొంటూ, దాని పేరుతో వార్డు ఏర్పాటు చేయడాన్ని పునరాలోచించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పూడూరు గ్రామం అన్ని అర్హతలూ కలిగిన ప్రధాన గ్రామమై ఉండగా, దాని పేరును పక్కన పెట్టి కిష్టాపూర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం అంగీకారంలేదన్నారు.అంతేకాక.. "పూడూరు పేరుతోనే డివిజన్ వార్డును ఏర్పాటు చేయాలి. అది సాధ్యం కాకపోతే కనీసం పూడూరు-కిష్టాపూర్ అనే సంయుక్త పేరుతో వార్డుకు నామకరణం చేయాలి" అని గ్రామ పెద్దలు స్పష్టం చేశారు.



## పెద్దేముల్‌లో పోలింగ్ చిట్టీలు అందక
# ఓటర్ల ఇబ్బందులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):



పెద్దేముల్ కేంద్రంలో పోలింగ్ చిట్టీలు అందక ఇబ్బందులు పడుతున్న ఓటర్లు

తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గురువారం పెద్దేముల్ మండలంలో జరిగిన తొలి విడుత గ్రామ పంచాయతి ఎన్నికల్లో పోలింగ్ చిట్టీలు అందక ఓటర్లు నానా ఇబ్బందులు పడ్డారు. ఉదయం పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ చిట్టీల కోసం బారులు తీరారు.ఈ విషయాన్ని ఎన్నికల అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నా యి. మరి కొంత మందికి పోలింగ్ చిట్టీలు రాక ఓటు వేయలేని సంఘటనలు వినబడుతున్నాయి. గతంలో ఎన్నికల సమయంలో మూడు రోజుల ముందు పోలింగ్ చిట్టీలు అందవేసేదని, ప్రస్తుత గ్రామ పంచాయతి ఎన్నికల్లో పోలింగ్ చిట్టీలు అందక ఓటర్లు నానా ఇబ్బందులు పడ్డారు.



పోలింగ్ చిట్టీల కోసం ఇబ్బందులు పడుతున్న ఓటర్లు

# గ్రామాభివృద్ధే నా లక్ష్యం...

- ఆశీర్వదించండి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చాను
- లాభం కాదు... సేవే నా మార్గం
- యువతనైన తనకు ఒక్క అవకాశం ఇవ్వండి
- పులుసుమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేశపల్లి ఐశ్వర్య రెడ్డి
- ఇంటింటి ప్రచారంలో దూసుకెళుతున్న ఐశ్వర్య రెడ్డి



పులుసుమామిడి సర్పంచ్ అభ్యర్థి కేశపల్లి ఐశ్వర్య రెడ్డి.




వికారాబాద్,మేజర్ న్యూస్(డిసెంబర్ 11)ః గ్రామాభివృద్ధే నా లక్ష్యమని,ప్రజలు ఒక్క సారి అవకాశం ఇస్తే అభివృద్ధిలో గ్రామాన్ని అగ్రాగామిగా తీర్చిదిద్దుతానని పులుసుమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేశపల్లి ఐశ్వర్య రెడ్డి పేర్కోన్నారు.పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె గురువారం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ......గ్రామం కోసం ఏదైనా చేయాలనే తపన నన్ను ముందుకు నడిపిస్తోందన్నారు.సరైన దిశలో చిన్న చిన్న మార్పులు కూడా పెద్ద అభివృద్ధికి దారి తీస్తాయనే నమ్మకం తనదన్నారు.పులుసుమామిడి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదిస్తే గ్రామానికి వచ్చే బడ్జెట్ ఎలా వాడుతున్నామో ప్రతి సంవత్సరం ఒకసారి సమీక్ష చేసి, ఆ వివరాలను గ్రామస్థులకి చూపిస్తామన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం అందించబడుతుందని ఆమె తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు కృషి చేస్తానని వెల్లడించారు.గ్రామంలో పార్క్ కమ్ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామం మొత్తం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని ఆమె తెలిపారు.గ్రామం మొత్తం సోలార్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానన్నారు. మురుగునీటి కాలువలను అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ గా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు మరియు మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.గ్రామ పంచాయతీ వద్ద బోర్‌వెల్ మరియు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని ఆమె తెలిపారు.గ్రామంలో ఉన్న దేవాలయాలకు అవసరమైన మరమ్మత్తులు చేయిస్తానన్నారు.పోలాలకు వెళ్లే రోడ్లు అభివృద్ధి చేస్తానని అన్నారు. పరమేశ్వరుని గుట్ట అభివృద్ధి చేసి, దారిలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే గుట్టపైవాష్రూమ్ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తానన్నారు. చించల్‌పేట్ రోడ్ మరియు పులుసుమా మిడి రోడ్లపై సోలార్ లైట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే బస్ స్టాండ్ పునరుద్ధరణ పనులు కూడా చేపడతానని తెలిపారు.ఆరోగ్య క్యాంపులు, వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాలు ఏర్పాటు చేయిస్తానని ఆమె పేర్కోన్నారు.గ్రామంలో వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానని,శ్మశాన వాటికలో సిమెంట్ రోడ్డు మరియు బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.శాకర వాగు వద్ద రోడ్ బ్రిడ్జ్ నిర్మాణం మరియు గుండ్లు కొట్టేందుకు షెడ్ నిర్మిస్తామన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చుతానని ఆమె వెల్లడించారు.కావున గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.



# సర్పంచ్‌గా ఆశీర్వదించండి...

- నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తా
- ఒక్క అవకాశం ఇస్తే ఆదర్శ గ్రామంగా మారుస్తా
- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా
- ఎల్లకొండ సర్పంచ్ అభ్యర్థి కొండయ్య(కొండల్) యాదవ్
- కొండల్ యాదవ్ గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచారం



ఎల్లకొండ సర్పంచ్ అభ్యర్థి కొండల్ యాదవ్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్ 11)ః సర్పంచ్‌గా ఆశీర్వదించండి,నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తానని ఎల్లకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొండయ్య(కొండల్) యాదవ్ పేర్కోన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఆయన దూసుకెళుతున్నారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అమ్మ,అక్క,చెల్లి,అన్న, తమ్ముడు, మామ,బావ అంటూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ ఉంగురం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతున్నారు. ఒక్క అవకాశం.. గ్రామ అభివృద్ధి కోసం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తూ అనేక కీలక వాగ్దానాలను ప్రకటించారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని చెబుతూ, మౌలిక వసతుల కల్పన, సామాజిక సంక్షేమంపై ప్రధానంగా దృష్టి సారించారు.ప్రధానంగా గ్రామ ప్రజలకు సురక్షితమైన నీటిని అందించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కొండల్ యాదవ్ హామీ ఇచ్చారు. అలాగే గ్రామ యువత కోసం క్రీడా మైదానం మరియు అవసరమైన క్రీడా సామగ్రిని




సమకూరుస్తానని తెలిపారు.ఎల్లకొండ గేట్ నుండి కోనాపూర్ గేట్ వరకు నాణ్యమైన రోడ్డు నిర్మాణం, పోచమ్మ గుడి వరకు సీసీ రోడ్డు మరియు లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. అంతేకాక, వ్యవసాయ భూములకు రోడ్డు నిర్మాణం కోసం ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తానని ప్రకటించారు. గ్రామంలోని భద్రత, వెలుగు కోసం ప్రధాన కూడళ్లలో హైమాక్స్ లైట్లు మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి స్తంభానికి వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తానని స్పష్టం చేశారు.అదే విధంగా ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితులకు తక్షణ సహాయం అందించేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని కొండల్ యాదవ్ వాగ్దానం చేశారు. ముఖ్యంగా ఆడబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఆడబిడ్డ జన్మిస్తే 'బంగారు తల్లి' పథకం ద్వారా తన వంతుగా రూ.5,555/- ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. అంతేకాకుండా, ప్రతి ఆడబిడ్డ పెళ్లికి అన్నగా తన వంతుగా చీర సారెతో పాటు రూ.11,111/- ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు.తనకు ఒక్క అవకాశం కల్పిస్తే, యెల్లకొండ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి కొండల్ యాదవ్ గ్రామ ప్రజలను కోరారు.కావున గ్రామ ప్రజలు ఉంగురం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.

## సర్పంచ్‌గా గెలిపించండి

# గ్రామం కోసం కష్టపడతా...

- బ్యాట్ గుర్తుకు ఓటువేసి గెలిపించండి
- సర్పంచ్ అభ్యర్థి వడ్ల శోభ పరమేశ్వర్



**నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):** లింగంపల్లి గ్రామ ప్రజల కోసం కష్టపడి వనిచేస్తానని గ్రామ అభివృద్ధి కోసం ఒకసారి అవకాశం. సర్పంచి అభ్యర్థి వడ్ల శోభ పరమేశ్వర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగం గా గురువారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాడ్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. లింగంపల్లి గ్రామ ప్రజలకు నా జీవితం అంకితం. సర్పంచిగా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా కచ్చితంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు వీధి దీపాలు యువత క్రీడా తెలిపారు. గ్రామంలో అవసరమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తారని చెప్పారు. ప్రభుత్వం పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని తెలిపారు. నన్ను ఆశీర్వదించి ఓటు వేస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అభ్యర్థిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామ ప్రజలు మీ కుటుంబ సభ్యురాలుగా నన్ను ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను.



# గ్రామాభివృద్ధే నా ప్రధాన లక్ష్యం...

## జాఫర్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చాకలి మహేష్ కుమార్



జాఫర్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చాకలి మహేష్ కుమార్

పరిగి. మేజర్,న్యూస్(డిసెంబర్11). జాఫర్ పల్లి 'గ్రామాభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని జాఫర్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చాకలి మహేష్ కుమార్ గ్రామ ప్రజలను అభ్యర్థించారు. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో జాఫర్ పల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఎల్లప్పుడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను ఇప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈనెల 17న జరిగే ఎన్నికల్లో జాఫర్ పల్లి గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.




సర్పంచ్ అభ్యర్థి మహేష్ కుమార్ గుర్తు ( కత్తెర గుర్తు).

# చిట్టీలు తీయడంలో వరించిన అదృష్టం

కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 11): ఎన్నికల్లో ఇద్దరికి సమానమైన ఓట్లు వచ్చాయి. మూడు సార్లు రికౌంటింగ్ చేసినా, ఫలితం ఒకేలాగా రావడంతో, చివరకు ఇద్దరి పేర్లు వ్రాసి చిట్టీలు తీయడంతో ఒకరిని అదృష్టం వరించింది. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని చిన్న ఎల్కిచర్లలో సర్పంచ్ ఎన్నికల్లో 5 మంది పోటీ చేశారు. గురువారం మధ్యాహ్నం పోలింగ్ ముగిశాక, కౌటింగ్ ప్రారంభించారు. బ్యాట్ గుర్తుపై పోటీ చేసిన గోపి రాములుకు 212 ఓట్లు, లేడీస్‌పర్స్ గుర్తుపై పోటీ చేసిన మరాఠి రాజ్‌కుమార్‌కు 212 ఓట్లు వచ్చాయి. మొదటి సారి రికౌంటింగ్ నిర్వహించారు. రాజ్ కుమార్‌కు 2 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. దీంతో మరో సారి అధికారులు రికౌంటింగ్ నిర్వహించారు. ఈసారి 3 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. దీంతో మూడో సారి రికౌంటింగ్ చేశారు. ఇద్దరికి సమానంగా 212 చొప్పున ఓట్లు వచ్చాయి. ఇక రికౌంటింగ్‌తో లాభం లేదని భావించిన అధికారులు ఇద్దరి పేర్లు చిట్టిలపై వ్రాసి, ఒక చిట్టిని తీశారు. దీంతో అదృష్టం రాజ్‌కుమార్‌ను వరించడంతో, సర్పంచ్‌గా రాజ్‌కుమార్‌ను ప్రకటించారు.



చిన్న ఎల్కిచర్ల సర్పంచ్ రాజ్‌కుమార్

# కొందుర్గు మండలంలో కాంగ్రెస్ మద్దతుదారుల హవా



వృద్ధురాలితో ఓటు వేయించి, తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు

కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 11): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి విడితలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో కొందుర్గు మండలంలో కాంగ్రెస్ మద్దతుదారుల హవా కొనసాగింది. గురువారం ఉదయం 7 గంటలకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటల వరకు 20 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. ఉదయం 11 గంటల వరకు 53 శాతం నమోదు అయ్యింది. మండల కేంద్రంలోని కొన్ని వార్డుల్లో పోలింగ్ చిట్టీలు ఓటర్లకు అందకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. కొంత మంది వృద్ధులు అనారోగ్యంగా ఉన్నా, వీల్‌చైర్‌పై వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. చివరకు కొందుర్గు మండలంలో 88 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

## – కొందుర్గు మండలంలో 88 శాతం పోలింగ్



వీల్ చైర్‌లో వృద్ధుడు.

మండలంలో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 22 గ్రామ పంచాయితీలు ఉండగా, 3 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 19 గ్రామ పంచాయితీలకు ఎన్నికలను నిర్వహించారు. కాంగ్రెస్ మద్దతు దారులు మండల పరిధిలోని పులుసుమామిడిలో సి అమర్‌నాథ్‌రెడ్డి, అయోద్యాపూర్‌తాండలో జర్పుల గోపాల్, వెంకిర్యాలలో మోత్కూరి యాదమ్మ, భైరంపల్లిలో పెద్దింటి జంగమ్మ, ముట్పూర్‌లో కనకమామిడి అంజయ్య, తంగళ్లపల్లిలో జి చందనా గోవర్ధన్ గౌడ్, శ్రీరంగాపూర్‌లో బేగరి రమేష్, గంగన్నగూడెంలో టి విక్రంరెడ్డి, ఆగిర్యాలలో ఎ శేఖర్‌రెడ్డి, చిన్న ఎల్కిచర్లలో మరాఠి రాజ్‌కుమార్(ఇద్దరికి 212 ఓట్ల చొప్పున రావడంతో చిట్టి తీశారు) బీఆర్ఎస్ మద్దతుదారులు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రిలో ఏ శ్వేత, మండల కేంద్రమైన కొందుర్గులో చౌడాపురం ప్రభాకర్, లాలాపేట్‌లో చర్లగూడెం శారద, విశ్వనాథ్‌పూర్‌లో సుండు శ్రీలత, ఉత్తరాస్‌పల్లిలో పుర్రగీత, మహాదేవ్‌పూర్‌లో బి అనూష, ఉమ్మెంత్యాలలో కె జ్యోతి, టేకులపల్లిలో పత్తి శ్రీశైలం, పర్వతాపూర్‌లో బిజేపి మద్దతుదారు బోయ అశోక్ నూతన సర్పంచ్‌లుగా గెలుపొందారు. మొత్తం 19 గ్రామ పంచాయితీల్లో 10 గ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ మద్దతు దారులు, 8 గ్రామ పంచాయితీల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు, ఒక్క గ్రామ పంచాయితీలో బిజేపి మద్దతుదారులు సర్పంచులుగా గెలుపొందారు.



రేగడిచిల్కమర్రి సర్పంచ్ ఏ శ్వేత



తంగళ్లపల్లి సర్పంచ్ జి చందన గోవర్ధన్ గౌడ్



శ్రీరంగాపూర్ సర్పంచ్ బి రమేష్



ముట్పూర్ సర్పంచ్ కనకమామిడి అంజయ్య



పర్వతాపూర్ సర్పంచ్ బి అశోక్



గంగన్నగూడెం సర్పంచ్ విక్రంరెడ్డి



బారులు తీరిన ఓటర్లు

# ఇయాకో నేషనల్ ఛాంపియన్స్‌గా మెరిసిన ఎలివేట్ ఫ్యూషన్ కిక్‌బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు

- "ఒడిశా-భువనేశ్వర్‌లో జాతీయ స్థాయిలో పతకాలు.." -"బడంగ్‌పేట్‌లో ఘన సన్మానం..టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌కు చెందిన ఎలివేట్ ఫ్యూషన్ కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు జాతీయ క్రీడా రంగంలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగిన ఇయాకో నేషనల్ ఛాంపియన్స్ - 2025 కిక్‌బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించి రాష్ట్రానికి, నగరానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని విద్యార్థులను ఘనంగా సన్మానించిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల పట్టుదల, కష్టసాధన, కోచ్ మార్గదర్శకత ప్రశంసనీయం, అని ఆమె అభినందించారు.
ఇందులో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నిర్వాహకులు శివకుమార్, గిరి ముదిరాజ్, కోచ్ ఆనంద్, అకాడమీ సభ్యులు పాల్గొన్నారు. ఎలివేట్ ఫ్యూషన్ అకాడమీ విద్యార్థుల జాతీయ స్థాయి విజయాలు స్థానిక క్రీడాభిమానుల్లో ఆనందం నింపగా, బడంగ్‌పేట్ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

# లక్ష ఇరవై వేల ఓట్లు- కేవలం మూడు డివిజన్లు ఎలా...?

-"బడంగ్‌పేట్‌కు 5 డివిజన్లు ఏర్పాటు చేయాలని బీజేపీ డిమాండ్" -"జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం.."

-"అసమాన విభజనతో ప్రజా ప్రాతినిధ్యం దెబ్బతింటోంది" అని బీజేపీ నేతల ఆగ్రహం"

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 11):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనం చేసిన నేపథ్యంలో జరిగిన వార్డుల పునర్విభజనపై స్థానికంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. విలీన ప్రాంతాల్లో భాగంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను 57 నాదర్గుల్, 61 బడంగ్‌పేట్, 62 బాలాపూర్ అనే మూడు డివిజన్లుగా మాత్రమే విభజించడం పట్ల బీజేపీ నేతలు కఠిన అభ్యంతరం తెలుపుతున్నారు. పక్కనే ఉన్న ఆదిభట్ల మున్సిపాలిటీకి 18 వేల ఓట్లు, తుక్కుగూడ మున్సిపాలిటీకి 25 వేల ఓట్లు మాత్రమే ఉండగా, వాటిని రెండు రెండు డివిజన్లుగా ఏర్పాటు చేశారు. కానీ లక్షా ఇరవై వేల పైగా ఓట్లు కలిగిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కేవలం మూడు డివిజన్లు మాత్రమే కేటాయించడం ప్రజా న్యాయానికి విరుద్ధమని బీజేపీ నేతలు మండిపడ్డారు.
ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను 5 డివిజన్లుగా పునర్విభజించాలి అనే డిమాండ్‌తో బీజేపీ నేతలు గురువారం బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో ఉన్న జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సరస్వతికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగా శంకర్, మాజీ కార్పొరేటర్ ఇంద్రసేన, బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, తర్రి మల్లేష్ యాదవ్, యెల్చల భాస్కర్




రెడ్డి, గుర్రం గూడ మాజీ సర్పంచ్ జంగారెడ్డి, నాగర్కుల్ మాజీ ఎంపీటీసీ ఏనుగు రామిరెడ్డి, నాయకులు శూర కర్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నేతలు స్పష్టం చేసిన విషయం..జనాభా%–%ఓట్ల ప్రాతిపదికకు విరుద్ధంగా జరిగిన ఈ విభజనను సరిచేయకపోతే ప్రజలతో కలిసి ఉద్యమానికి సిద్ధం అవుతాం, వినతిలో పేర్కొన్న అంశాలని కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా... ఆశీర్వదించండి

–బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి –సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 11) : ప్రజలకు అందుబాటులో ఉంటా.... ఆశీర్వాదించండి.... అభివృద్ధి చేసి చూపిస్తా....అని గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం కుమ్మెర గ్రామంలో మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల ప్రజలు ఆదరించి దీవించి గెలిపించాలన్నారు. మీ ఓటుతో ఆదరించి దీవిస్తే గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు హామీల వరాలు కురిపించారు. ప్రజలు నన్ను ఆశీర్వాదించి గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలోని సమస్యలను పరిష్కరించి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను తెలుసుకుని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతానని తెలిపారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల్లోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి లైట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల పక్షానా నిలబడుతానని చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కారమే నా లక్ష్యమన్నారు. ప్రజలకు రావాల్సిన ప్రతి పథకాన్ని అందించేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

# ఆశీర్వదించండి.. నిరంతరం సేవచేస్తా...

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రజనీ అశోక్...



రూప్ ఖాన్ పెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రజనీ అశోక్.

**పరిగి.మేజర్ న్యూస్.(డిసెంబర్ 11):** రూప్ ఖాన్ పెట్ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచ్ గా ఆశీర్వదించండి నిరంతరం గ్రామాభివృద్ధికి సేవ చేస్తానని రూప్ ఖాన్ పెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రజనీ అశోక్ కోరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటువేసి అత్యధిగా మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తన సమస్యగా భావించి వెంటనే సమస్యలు పరిష్కారిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉందని గ్రామంలో కూడా అధికార పార్టీకి చెందిన అభ్యర్థి తనను గెలిపిస్తే గ్రామానికి ఎక్కువ నిధులతో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామ ప్రజలందరూ ఎన్నికల్లో తనకు అండగా ఉండాలని ఈ నెల 17న జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.



ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రజనీ అశోక్

# పెద్దేముల్‌లో పోలింగ్ చిత్రాలు...



ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ అభ్యర్థులు



ఓటు వేయడానికి వస్తున్న వృద్దురాలు



ఓటు వేశానని చూయిస్తున్న వృద్దురాలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెందర్ 11)ః**

గురువారం పెద్దేముల్ మండలంలో పంచాయతి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండలంలోని మంబాపూర్, పెద్దేముల్, గాజీపూర్, తట్టెపల్లి, అడ్కిచెర్ల, కందనెల్లితో పాటు పలు గ్రామాలల్లో వృద్దులు, వికలాంగులు, బాలేంతలు ఓట్లు వేసేందుకు కేంద్రాల వద్దకు వచ్చారు.మరి కోంత మంది ఉల్లాసంగా ఓట్లు వినియోగించుకున్నారు.

ముఖ్యంగా కొత్త గ్రామ పంచాయతీలల్లో యువకులు, మహిళలు,గ్రామ ప్రజలు ఉల్లాసం పట్టలేదు.కేంద్రాల వద్దనే ఓటింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు జరిగే వరకు అక్కడనే ఉండి పోయారు.

# క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :
క్రిస్మస్ పర్వదినాన్ని భక్తి భావంతో అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరించుకొని రాజధాని పాస్టర్ ఫెలోషిప్స్ ఆధ్వ ర్యంలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకకు ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహనీయుడు ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకుని క్రిస్మస్ ను ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఏసుప్రభు సాటి మానవుడిపై చూపిన ప్రేమ, ఆయన సేవాతత్పరత, బోధనలు, శాంతియుత మార్గం అందరికీ ఆచరణీయమన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకలరాముయాదవ్, పాస్టర్లు లెనోర్డ్ మీఘర్, రెవరెండ్ డాక్టర్ దార్ల విజయ్, రెవరెండ్ డాక్టర్ జి.డి. క్రిస్టాఫర్, రెవరెండ్ డాక్టర్ జి.సుదర్శన్, మనీ ప్రసా ద్, సుదర్శన్, డానియల్ బాబు, కృష్ణప్రసాద్, శ్రీనివాసరాజు, ఆనంద్ కుమార్, సదానందం, వినోద్ కుమార్, విక్టర్, ఎర్రబాబు, ఎలీషా, నాయకులు బైరు అనిల్, మల్లేష్ యాదవ్, నర్సింగ్, కిట్టు, నగేష్, డేనియల్ షేక్, సూర్యప్రకాష్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా...

● బర్కత్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి భ్రమరాంబ విశ్వనాథ్



బర్కత్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి భ్రమరాంబ విశ్వనాథ్.

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 11). బర్కత్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తానని బర్కత్ పల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి భ్రమరాం బ విశ్వనాథ్ ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సర్పంచ్ ఎన్నికలో తన కు బ్యాట్ గుర్తు వచ్చిందని ప్రజలు బ్యాట్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఇంటింటికి నల్లా నీరు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని, వీధిలో సీసీ రోడ్లు నిర్మిస్తానని పేర్కొన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలోనే ఉండి ఎప్పటి సమస్యలు అప్పుడే తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలి - కార్పోరేటర్ ధర్పల్లి

**కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :**
ఎల్‌బీ నగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ జానకీ ఎన్‌క్లేవ్ కాలనీలో రూ. 1.05 లక్షల వ్యయంతో కొత్త సిసి రోడ్ పనులు వేయబడుతున్నట్లు జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి సిసి రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్ పనులను అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా వాటర్ స్టాగ్నేషన్ పాయింట్స్ ఉండకుండా స్లోప్ మ్యాచ్ చేస్తూ పనులు చేయాలని సూచించారు.కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని తెలిపారు.అలాగే, ఈ రోడ్ పనులు పూర్తయి న తర్వాత కాలనీ వాసుల రాకపోకలు మరింత సులభంగా, సురక్షితంగా మారుతాయని పేర్కొన్నారు.

## ఎస్.పీ. బాలసుబ్రమణ్యం విగ్రహంపై వివాదం తగదు

**హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :**
రవీంద్ర భారతిలో గాయకుడు ఎస్పి బాలసుబ్రమణ్యం విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం తగదని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కుమార్ చౌదరి అన్నారు. గురువారం హైదర్గూడా ఎన్ ఎస్ ఎస్ భవనంలో ఆయన సమితి సభ్యులు కమలేష్, ఆనంద్ ,గోపాలకృష్ణ, చిట్టి బాబులతో కలిసి మాట్లాడారు. అందరిని గౌరవించుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలపై ఉన్నదని అన్నారు.

బాలు విగ్రహాన్ని ప్రభుత్వం పెట్టాలని నిర్ణయిస్తే క్రాంతి దళ్, ఇతర సభ్యులు వ్యతిరేకించడం దురదృష్టకరమన్నారు. గద్దర్ వంటి తెలంగాణ కవుల విగ్రహాలను సైతం ప్రతిష్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి పొందేందుకు ప్రయత్నించాలని కోరారు. ఉభయ రాష్ట్రాల అభివృద్ధి ధ్యేయంగా అందరం కలిసి ముందుకు నడవాలని తెలిపారు. తెలుగు కవులను గౌరవించుకోవాలని అన్నారు. బాలు విగ్రహ స్థాపనను అడ్డుకుంటే తాము పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన వెల్లడించారు.

సూర్య
12
శుక్రవారం
12 డిసెంబర్ 2025

# అన్నదానం..!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అశోక్ నగర్ లోని అభిరామ్ ఐఎఎస్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిరామ్ జన్మదిన పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా సివిల్స్, గ్రూప్ అభ్యర్థుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభిరామ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో తమ వంతు భాగస్వాములు కావడానికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపు 2000 మందికి పైగా అన్నదానాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో అభిరామ్ ఐఎఎస్ అకాడమీ ఉద్యోగులు అనిల్ , కీర్తి,భాను, అశోక్ ,చింటూ, నరసింహ, ప్రవీణ్, రేష్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర గ్రామ ప్రజలకు నా జీవితం అంకితం

-ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి -సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 11) : కుమ్మెర గ్రామ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తానని, గ్రామాభివృద్ధి కోసం ఒక్కసారి అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ ప్రజలకు నా జీవితం అంకితమని, సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తెచ్చి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు, వీధి దీపాలు, యువతకు క్రీడలో, ఉపాధి అవకాశాల్లో ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని తెలిపారు. నన్ను ఆశీర్వాదించి ఓటు వేస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. మీ అమ్యూలమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## భారతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన స్పీకర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 11) : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బందారి ఆగిరెడ్డి తల్లి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బందారి శైలజాఆగిరెడ్డి అత్త బందారి భారతమ్మ ఇటీవల మరణించింది. దశదినకర్మ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ వారి నివాసానికి వెళ్లి భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆగిరెడ్డి దంపతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. భారతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఆయన వెంట చేవెళ్ల సొసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చన్‌వెళ్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, నాయకులు మల్లారెడ్డి, రవీందర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఐక్యతతోనే కాలనీల సమగ్రాభివృద్ధి సాధ్యం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఐక్యతతోనే కాలనీలు శరవేగంగా సమగాభివృద్ధి చెందు తాయని బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ 25 సంవత్సరాలు పురస్కరించుకుని బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రజతోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భం గా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కాలనీ అసోసియేషన్ రజతోత్సవ సంబురాలు ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షిస్తూ కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ వాసులకు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో ప్రజలకుకావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి, వారి సహకారంతో కాలనీని అభివృద్ధి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ వాసుల నడుమ ఉన్న ఐక్యమత్యంతో ఇది సాధ్యమైందని ఇతర కాలనీలు వారు కూడా ఇదే రీతిలో తమ కాలనీలను అభివృద్ధి చేసుకోవాలని,ఇందుకు తన వంతు సహకారం ఉంటుందని నందికం టి శ్రీధర్ హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కాలనీ అసోసియేషన్ నాయకు లు పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానిం చారు. అంతకు ముందు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గత 25 సంవత్స రాలుగా తమ కాలనీ అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. తాము సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుని వెళ్లగానే నిధులు కేటా యించారని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి వారి సంపూర్ణ మద్దతుతో కాలనీలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నా మని చెప్పారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన సొంత డబ్బులతో కాలనీలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్యాం రాజ్యలక్ష్మి సహాయ సహకారంతో తమ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించుకోవటం జరిగిందని ఈ సందర్భంగా అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.తమ కాలనీవాసి ఏ.రవీంద్రనాథ్ సొంత డబ్బుతో కాలనీ స్వాగత తోరణం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయనకు ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ బద్దం పరుశురాం రెడ్డి, ఏ. నటరాజన్, కాలనీ అధ్యక్షుడు పి.దశరథ్ , ప్రధాన కార్యదర్శి ఎన్. సీతారాంరావు, సీని యర్ ఉపాధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షుడు గుత్తి రాంచందర్, సెక్రెటరీ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, అచ్యుత్ రావు, మోహన్ కుమార్, ప్రసా ద్, మహిళా అధ్యక్షురాలు జె.మంజులరెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.లహరిక, యువత అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వికాస్ నేత, మనోజ్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ నగర్ కాలనీ రజతోత్సవ వేడుకలో 'నందికంటి శ్రీధర్




## నిరుద్యోగ జాబ్ మేళాకు విశేష స్పందన..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ సంఘ సేవకులు టి దినకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముషీరాబాద్ లోని నిరుద్యోగ అభ్యర్థులకు గురువారం ముషీరాబాద్ లోని హెరిటేజ్ ప్యాలెస్ లో నిర్వహించిన ఉచిత మెగా జాబ్ మేలాకు విశేష స్పందన లభించింది. ఈ మేళాలో 195 కంపెనీలు పాల్గొనగా 5200 మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. వీరిలో 2010 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియమక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జాబు నిరుద్యోగ జాబ్ నిర్వాహకులు టి దినకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల లక్షలాదిమంది చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు రావడం లేదని తెలిపారు. ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్రంలో ఐటీ కంపెనీలు, ప్రైవేట్ ఆస్పత్రులు యజమాన్యాలు, హోటల్ మేనేజ్మెంట్ సంస్థలు, ఇతర ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి ఈ నిరుద్యోగ మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తన ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరుద్యోగ మేళాకు 5000 మందికి పైగా నిరుద్యోగులు పాల్గొనడం వారిలో 2100 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని నిరుద్యోగమేళాలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా తనకు వీలైనంతవరకు విశ్వభార్ తనకు వీలైనంత వరకు ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు అన్ని విధాల సేవా కార్యక్రమాలు అందిస్తానని దినకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దినకర్ రెడ్డి టీం సభ్యులు పాల్గొన్నారు.

## 15న కోదాటి జయంతి ఆత్మీయ సత్కారాలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఈనెల 15న స్వాతంత్ర్యసమరయోధుడు, గ్రంథాలయ ఉద్యమ కారుడు ఏపీ గ్రంథాలయ పరషత్ మాజీ అధ్యక్షుడు కోదాటి నారాయణరావు 112వ జయంతిని పురస్క రించుకుని గ్రంథాలయ ఉద్యోగులు, జర్నలిస్టులకు ఆత్మీయ సత్కారాలు చేయనున్నట్లు కామన్ దయాస్ సంస్థ అధ్యక్షులు తంగెళ్ళపల్లి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరిగే కవిసమ్మేళనం- పుస్తకం, గ్రంథాలయాల ప్రాధాన్యతపై నిర్వహిస్తున్నామన్నారు. ఆత్మీయ సత్కారాలు పొందే ఉద్యోగులు,జర్నలిస్టులు వీరే-ఎల్. చంద్రకళ (గ్రేడ్1,సీసీఎల్), భాగ్యాగౌడ్ (ఔట్‌సోర్సింగ్), శ్రీకాంత్ యాదవ్ (ఔట్‌సోర్సింగ్), ప్రవల్లిక(సికింద్రాబాద్ సిటీ గ్రంథాలయం), ప్రశాంతి (ఔట్‌సోర్సింగ్), రాజేశ్(సీసీఎల్ ఉద్యోగి), జయసూర్య(జర్నలిస్టు), విజయానందరావు(జర్నలిస్టు), గుడి గణేష్(జర్నలిస్టు), చిలుకూరి అఖిలేష్(జర్నలిస్టు), రేణుక(సీసీఎల్), సులోచన(సీసీఎల్)-తో పాటు 5గురు సీసీఎల్ విద్యార్థులకు ఆత్మీయ సత్కారం ఉంటుందన్నారు. చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో ఈనెల 15న ఉదయం 10గం.లకు ఈ వేడుక ఉంటుందన్నారు. కవులకు తంగెళ్ళపల్లి రచన 'నీ స్నేహం కోసం'కథల పుస్తకం అందజేయబడుతుందని ఆయన తెలిపారు. కవులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని 8790874028 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## భారత తొలి సోడియం అయాన్ స్టోరేజ్ వ్యవస్థలను ఆవిష్కరించిన న్యాక్సియాన్ ఎనర్జీ

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శుభ్రమైన శక్తి రంగంలో కీలక మైలురాయిగా, దేశంలోని తొలి ప్రత్యేక సోడియం-అయాన్ ఎనర్జీ సంస్థ న్యాక్సియాన్ ఎనర్జీ భారత మార్కెట్లో సోడియం-అయాన్ ఆధారిత ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలను అధికారికంగా ఆవిష్కరించింది. పూర్తిగా దేశీయంగా రూపుదిద్దుకున్న ఈ సాంకేతికత, లీడ్ అసిడ్ బ్యాటరీలకు భద్రతాయుతమైన, తేలికైన, ఖర్చు తగ్గించే ప్రత్యామ్నాయంగా నిలవనుంది. గృహ, వాణిజ్య, పారిశ్రామిక, రక్షణ రంగాల్లో పెరుగుతున్న శుద్ధమైన శక్తి అవసరాలను తీర్చేందుకు ఈ ప్లాట్‌ఫామ్ కీలక పాత్ర పోషించనుంది.కోయంబత్తూరులోని తయారీ కేంద్రంలో డిజైన్ నుంచి నిర్మాణం వరకు రూపొందించిన ఆల్-ఇన్-వన్ వ్యవస్థలో బ్యాటరీ, ఇన్వర్టర్, సోలార్ ఎంపీపీటీ అన్నీ ఒకే యూనిట్‌గా సమీకరించబడ్డాయి. పాత తరహా బ్యాటరీల్లో కనిపించే నీళ్ల నింపడం, తుప్పు, ఉబ్బడం వంటి సమస్యలను పూర్తిగా తొలగించే జీరో మెయింటెనెన్స్ డిజైన్ దీని ప్రత్యేకత. దీర్ఘ చక్రాయుష్షు, అత్యుత్తమ పనితీరు, భారత వాతావరణ సహనానికి అనుకూలంగా ఉండటం దీని బలోపేత లక్షణాలు. డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ, సోడియం-అయాన్ టెక్నాలజీ దేశ శక్తి స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా ముడిపదార్థాల పరిమితులను అధిగమించడంలో ఈ ఆవిష్కరణ పెద్ద అవకాశమని పేర్కొన్నారు. అగ్ని పట్టని, విషరహిత రసాయన నిర్మాణం కారణంగా థర్మల్ రన్‌వే ప్రమాదాలు లేకపోవడం గృహాలు, కార్యాలయాలు, ఇండోర్ ఇన్‌స్టాలేషన్‌లకు ఈ వ్యవస్థను మరింత అనుకూలంగా చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సోడియం-అయాన్ బ్యాటరీలు వేగంగా చార్జ్ అవడం, అధిక శక్తి ఉత్పత్తి ఇవ్వడం వీటి ప్రధాన ప్రయోజనం. న్యాక్సియాన్ రూపొందించిన కొత్త వ్యవస్థలు ఏసీలు, కంప్రెసర్లు, పంపులు, వెల్డింగ్, కట్టింగ్ వంటి భారీ లోడ్లను సైతం సులభంగా నడిపే సామర్థ్యం కలిగి ఉన్నాయి.